



# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025


## కొత్త మద్యం దుకాణాలకు

# నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ...

### కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన ఎక్సైజ్ శాఖ..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

మద్యం దుకాణాలకు నేటి నుండి అక్టోబర్18 వరకు దరఖాస్తుల స్వీకరినమద్యం దుకాణా దారుల ఎంపికకు అక్టోబర్ 23న లాటరీలు నిర్వహణ.కొత్త మద్యం దుకాణాలకు రూ,3 లక్షల దరఖాస్తు రుసుం నిర్ధారణ.రెండేళ్ల




కాలానికి అనుమతులతో కొత్త లైసెన్సులు ఇవ్వనున్న ఎక్సైజ్ శాఖ.మద్యం దుకాణాలకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన ఎక్సైజ్ శాఖ. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు కొత్త దుకాణాలకు లైసెన్సు.ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడినవారు దుకాణాలకు అనర్హులు.ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయనివారు అనర్హులు.మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్,ఎస్సీ, ఎస్టీ,లకు రిజర్వేషన్.

షెడ్యూల్ కు మార్గదర్శకాలు జారి.మద్యం దుకాణాలు కేటాయింపు.గౌడ్ 15 శాతం,ఎస్సీలకు 10 శాతం, ఎస్టీ లకు 5 శాతం.రాష్ట్రవ్యాప్తంగా 2620 పద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ.రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**జిన్నారం మేజర్ న్యూస్:**



2 లో..

## బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా లో

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



తెలంగాణ అస్థిత్వానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ సంబురాలను బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో KTR గారి పిలుపు మేరకు నిన్న సాయంత్రం హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ

మిగతా 2 లో..

## మద్యం షాపుల నిర్వహణకు రిజర్వేషన్ల ఎంపిక



2 లో..

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి




## ఏంపీడీవో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

# రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి



**సిద్దిపేట ప్రతినిధి/ హుస్నాబాద్,మేజర్ న్యూస్......**

అక్కన్న పెట మండల కేంద్రంలో కోటి యాభై లక్షల తో నిర్మించనున్న ఎంపీడీవో కార్యాలయ భవనానికి గురువారం రోజున రాష్ట్ర రవాణా, శాఖ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....

చాలా కాలం నుండి సొంత భవనం లేకుండా అద్దె భవనంలో కొనసాగుతున్న ఎంపీడీవో కార్యాలయానికి కోటి 50 లక్షలతో నిర్మాణం చేపట్టి శంకుస్థాపన చేసుకోవడం

మిగతా 2 లో..

## పబ్జీ ఆటలను

# ఆడకుండా చూడాలి

### పోలీస్ కమీషనర్..... అనురాధ

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

దసరా సెలవుల దృష్ట్యా పిల్లల భద్రత పట్ల తల్లితండ్రులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమీషనర్ అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని ,భవిష్యత్తు భారతావనికి వారె పునాదులని, వారిని కంటికి రెప్పలాగా కాపాడుకోవలసిన భాద్యత ప్రతి



ఒక్కరిపై ఉన్నదని అన్నారు.ప్రతి సంవత్సరం దసరా సెలవులలో ఎంతో మంది అమాయక విద్యార్థులు ఆకారణంగా ప్రాణాలు పోగొట్టుకొని కన్న వారికీ కడుపుకోత మిగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తల్లితండ్రులకు చెప్పకుండా పిల్లలు ఎక్కడికి వెళ్లకుండా చూడాలని తెలిపారు. మిత్రులతో కలిసి ఆడుకుంటూ అటునుంచి అటే చెరువు వద్దకు, కుంటల

మిగతా 2 లో..

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.**

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంట, వెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ పి ప్రావీణ్య, రెవెన్యూ అధికారులను ఆదేశించారు ఆదేశించారు. గురువారం జిల్లా లోని ఆర్ డి ఓ లు, తహశీల్దార్ల తో కలెక్టరేట్ సమావేశమ ందిరంలోభూభారతి అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు నిర్ణీత ప్రొఫార్మాలో అవసరమైన పూర్తి వివరాలు జత చేసి తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయానికి ఆర్డిఓ కార్యాలయం నుండి కలెక్టరేట్ కు పంపించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు . నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు.సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సంబంధిత స్థలాలను పరిశీలించి విచారణ జరపాలని అధికారులకు సూచించారు. వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, జీఐఎస్ ఆధారిత సర్వే డిజిటైజేషన్ వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి, భూ రికార్డులను పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాదా బైనామాలు కు సంబంధించి పూర్తి వివరాలతో వచ్చిన దరఖాస్తు అన్నిటికి సంబంధించిన ఫైళ్లను అన్ని సిద్ధం చేసుకోవాలని తెలిపారు .కలెక్టరేట్ వచ్చిన ఫైళ్లను కలెక్టరేట్ కు సంబంధించి సెక్షన్ అధికారులు క్షుణ్ణంగా సెక్షన్ అధికారులు వచ్చిన ఫైల్ కు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన ఫైల్ నోట్లు రాసి సిద్ధం చేయాలన్నారు . ఒకవేళ ఫైల్ రిజెక్షన్ అయితే ఎందుకు రిజెక్షన్ చేశాము, అన్న వివరాలు సైతం నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు . తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయాల నుండి వచ్చిన ఫైళ్లను జిల్లా స్థాయిలో రూపొందించిన నిర్ణీత ప్రొఫార్మ ప్రకారం సంబంధిత ఫైల్స్ రానున్న 15 రోజుల్లో భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం భూభారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి / జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా , అందోల్ ఆర్డీఓ పాండు , సంగారెడ్డి ,జి.రాజేందర్ ,జిల్లా లోని తహసీల్దార్లు పాల్గొన్నారు .

# పబ్జీ ఆటలను ఆడకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి..)

వద్దకు పోయి ఈత రాకుండానే ఉత్సాహంతో వాటిలో దిగి ప్రమాదాల్లో పడకుండా చూసుకోవాలన్నారు. సరదా కోసం బైకులను,కార్లను పిల్లలకు ఇవ్వరాదన్నారు. సరదాగా రైడ్ కు వెళ్లివారు ప్రమాదాలకు గురి కావడమే కాక ఇతరుల ప్రాణాలకు హానీ కలిగించకుండా చూడాలన్నారు.ఒకవేళ నియమిత కాలం కొరకు మొబైల్ ఫోన్ ఇచ్చినా, వారు ఎవరితో ఛాటింగ్ చేస్తున్నారో గమనిస్తూ ఉండాలన్నారు. పేస్ బుక్, వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు,ఫోటోలు పోస్ట్ చేయవద్దని సూచించారు. మొబైల్ ఫోన్లో ప్రమాదకర, హింస ప్రవృత్తిని ప్రేరేపించే "పబ్జి" లాంటి ఆటలను ఆడకుండా చూడాలన్నారు.మొబైల్ ఫోన్లో పిల్లలను ఇష్టం వచ్చినట్లు గేమ్స్. యాప్స్ డౌన్లోడ్ చేయనివ్వరాదన్నారు. ఇంటి పరిసరాలలో ఉన్న మామిడి, చింత, వేప మొదలగు చెట్లను పిల్లలు సరదాగా ఎక్కే ప్రయత్నం చేసి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు.రోడ్లపై ఆటలు ఆడకుండా ,రోడ్లకు అడ్డముగా పరిగెత్తకుండా చూడాలన్నారు. అపార్ట్ మెంట్లలో ఉండేవారు పిల్లలు మాటి మాటికి లిఫ్ట్ కేబిన్లోకి ఒంటరిగా పోయి, అందులోని బటన్ లు ఇష్టం వచ్చినట్లు నొక్కి అందులో ఇరుక్కొని ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు.తల్లితండ్రులు,పెద్దల పర్యవేక్షణ లేకుండా పిల్లలను దూర ప్రాంతాలకు ,పిక్నిక్ లకు ,టూర్ లకు పంపరాదన్నారు.సెలవు దినాల్లో పిల్లలకు ఆసక్తి ఉన్న రంగం లో శిక్షణ ఇప్పిస్తూ,ఇంటిలో ఉన్నప్పుడు సంస్కృతి ,సంప్రదాయాలు మరియు నైతిక విలువల గురించి తెలియజేయాలని అన్నారు.

## అంగన్వాడీలకు తొలి దసరా సెలవులు

**చారిత్రాత్మక నిర్ణయం చేర్లగోపులారం టీచర్ అనసూయ స్పందన**

**కొండాపూర్ మేజర్ న్యూస్**



"తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటిసారి అంగన్వాడీలకు దసరా సెలవులు ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉంది. అని చేర్ల గోపులారం అంగన్వాడి టీచర్ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మా సంఘాలు, అంగన్వాడీ సిబ్బంది నిరంతరం ప్రభుత్వాల దృష్టికి మా సమస్యలను తీసుకెళ్లారు. పండుగల సమయంలో అదనపు సేవలు చేస్తున్నా, అధికారిక సెలవులు లేకపోవడం మా మనసులో పెద్ద లోటుగా ఉండేది. ఆమె హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి కృతజ్ఞతలుఅనసూయ మాట్లాడుతూ "మా సేవలను ప్రభుత్వం గుర్తించి దసరా సెలవులు ప్రకటించడం మాకు ఆత్మవిశ్వాసాన్ని కలిగించింది. అంగన్వాడీ హక్కుల కోసం పోరాడిన సంఘాలకు, మా సమస్యలను పరిష్కరించేందుకు ముందడుగు వేసిన రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు" తెలిపారు.సిబ్బందిలో ఉత్సాహంఈ నిర్ణయం అంగన్వాడీ సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే రోజుల్లో మరిన్ని సమస్యలు పరిష్కరించబడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు

## కార్మిక కుటుంబానికి అండగా నిలిచిన.. ఎమ్మెల్యే

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

గుమ్మడిదల మండల పరిధిలోని ఎస్వీఎస్ పరిశ్రమలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం ఇప్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పొట్టకూటి కోసం కుటుంబాలను విడిచిపెట్టి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పటాన్చెరు నియోజకవర్గ పారిశ్రామిక వాడలో ఎందరో కార్మికులు వలస వచ్చి బ్రతుకుతున్నారు. అలాంటి కుటుంబాలకు ప్రమాదం సంభవిస్తే నేనున్నానంటూ ఆయన తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఎమ్మెల్యే పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి 25 లక్షల చెక్కుని కుటుంబ సభ్యులకు అందజేశానని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్మికులు మృతుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## మద్యం షాపుల నిర్వహణకు రిజర్వేషన్ల ఎంపిక

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జిల్లాలో మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ మరియు బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ హైమావతి ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ మరియు బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు.జిల్లాలో మొత్తం 93 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో 9 ఎస్సీ సామాజిక వర్గానికి మరియు 16 గౌడ కులాలకు లాటరీ ద్వారా షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి కవిత, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ మరియు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి..)

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ గ్రామం తెలంగాణ కాలనీ సర్వే సంఖ్య 27లో అక్రమ కట్టడాల పై వచ్చిన ఫిర్యాదుల మేరకు రెవెన్యూ యంత్రాంగం కొరడా ఝులిపించారు.గురువారం జిన్నారం తహసిల్దార్ దేవదాస్ ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ అక్రమంగా నిర్మించిన బేస్మెంట్లను జెసిబి తో కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూములను ఆక్రమించాలని ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే పలుమార్లు కూల్చివేతలు జరిపిన మళ్లీ అక్రమార్కులు నిర్మాణాలు చేపడుతున్నారని ఈ వ్యవహారంపై కఠినంగా వ్యవహరించాలని స్థానికులు అధికారులు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలం సూచిక బోర్డును స్థానికంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా లో

(మొదటి పేజీ తరువాయి..)



నిర్వహించారు.ఈ వేడుకలకు భారతి నగర్ డివిజన్ మహిళా బీఆర్ఎస్ నాయకురాళ్లు కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి గారి నివాసం నుండి



బయలుదేరి, ఆమెతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర మహిళా నాయకురాలితో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి గారు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ ఉత్సవాలను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఏంపీడీవో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి

(మొదటి పేజీ తరువాయి..)

జరిగిందన్నారు. తాసిల్దార్ కార్యాలయ%శీ% త్వరలో శంకుస్థాపన చేసి భవనం నిర్మిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు.పలు రోడ్లు, గ్రామపంచాయతీ భవనాల శంకుస్థాపన పలు ప్రారంభోత్సవాలు చేసుకున్నామని తెలిపారు.గౌరవెల్లి ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల కోసం కాలువల భూ సేకరణ ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత వైద్యానికి పోవద్దు...

# వాతావరణ మార్పులోస్తున్నాయి

## జోగిపేట ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ ఏండి షరీఫ్



**అందోల్ మేజర్ న్యూస్:**

వర్షాకాలం సిజినల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, ఎలాంటి జ్వరం వచ్చినా అశ్రద్ధ చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలనీ, వైద్యుల సలహాల మేరకే మందులు వాడాలని జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ డిసిహెచ్ఎస్ ఏండి షరీఫ్అన్నారు. గురువారం జోగిపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య, ఆర్ఎంఓ అశోక్, వైద్య సిబ్బందితో కలిసి జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రతి వార్డును కలియ తిరుగుతూ రోగులకు ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మరింత మెరుగైన వైద్యం అందించే విధంగా వైద్యులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఇన్ పేషెంట్ రోగులకు డైట్ ఫుడ్, పాలు, ఇడ్లీ బ్రెడ్, ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాలని ఆదేశించారు. ముందస్తు వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జ్వరం వచ్చినప్పుడు వెంటనే రక్తపరిక్ష చేయించుకుని అది ఏ రకమైన జ్వరమో నిర్ధారించుకోవాలనీ,. ఇష్టానుసారంగా సొంత వైద్యానికి పోవద్దు. వాతావరణ మార్పుల కారణంగా అనేక సమస్యలు చుట్టుముడతాయి. ఈ సమయంలో వ్యాధులు సంక్రమించనుండడంతో చాలా మంది ఇబ్బందులు పడే అవకాశముందన్నారు. జోగిపేట ఏరియా ఆసుపత్రికి 150 పడకల సౌకర్యానికి స్థానిక మంత్రి కృషి చేస్తారని తెలిపినట్లు ఆయన అన్నారు. ఈయన వెంట వైద్యులు, వైద్య సిబ్బంది, పలువురు ఉన్నారు.

# బస్తీ దర్శన్ కార్యక్రమం





**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ లో ఉన్న ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో బస్తీ దర్శన్ కార్యక్రమంలో పాల్గొని, కాలనీ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్న రామచంద్రపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బురుగడ్డ పుష్పనగేష్ గారు. కాలనీ లో గతం నుంచి కాలనీ లో స్ట్రీట్ పోల్స్ సమస్యలు ఉన్నాయి అని, అలాగే కరెంటు సమస్యలు ఉన్నాయి అని తెలుపడంతో ఎలక్ట్రిసిటీ విభాగ అధికారులు డీఈ భాస్కర్, ఏఈ రాజేష్ మరియు వారి లైన్ మెన్ తో కలిసి పర్యటించి, వెంటనే కరెంటు సమస్య పరిష్కరిస్తామని, ఇంటర్నెట్ కేబుల్స్ వల్ల ఈ సమస్య వస్తుందని తెలిపారు అలాగే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాలనీ లో ఉన్న గుంతలను పూడ్చి రోడ్లు క్లియర్ చేస్తున్నారు. వారితో కాలనీ అధ్యక్షులు వీర్శెట్టి, గోవర్ధన్ రెడ్డి, బ్రహ్మ రాజు, రాజ్ కుమార్, నాగేశ్వర్, చంద్రమౌళి, మురళి మనోహర్, కాలనీ సొసైటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా నిర్వహించిన దీన దయాల్ జయంతి వేడుకలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

గురువారం సదాశివపేట పట్టణ బి. జే. పి. కార్యాలయంలో దీనదయాళ్ ఉపాధ్యాయుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయులు గారు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్దాంతకర్త. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. 1937లో మొదట స్వయంసేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారని ఈ సభాముఖంగా తెలియ పరిచారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ పట్టణ బి. జె. పి. పట్టణఅధ్యక్షులు శ్రీనివాస్ ఆర్య, పట్టణ ఉపాధ్యక్షులు కూచని సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి, ఉషన్నగారి శ్రీశైలం, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షుడు జి. శివలింగం, పట్టణ ఉపాధ్యక్షుడు భవాని ప్రసాద్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రాజ్, మున్ను రు నాగరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు



## అమ్మవారి ఆలయంలో ఘనంగా జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు శ్రీ జయ దుర్గ భవాని మాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగాజరుగుతున్నాయి. గురువారం అమ్మ వారి ఆలయం లో కవిత మల్లేశం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేపట్టారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి, ఈ సందర్భంగా సిఐటియు కమిటీ సభ్యులు కే. రాజయ్య మాట్లాడుతూ... సాంప్రదాయ పాటలతో నృత్యాలతో ఉత్సాహంగా వేడుకలు నిర్వహించాం అని ఆయన తెలిపారు. కార్మికుల ఐక్యత సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రత్యేకగా ఈ వేడుకలు నిలిచాయి, బతుకమ్మ పండుగలో భాగంగా పూలతో అలంకరించిన బతుకమ్మలను సాంప్రదాయ పద్ధతిలో ఆటపాటలతో ఘనంగా నిర్వహించాము అని తెలిపారు. సమాజంలో స్త్రీ పురుషులు మానవత్వం సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. మహిళల పట్ల వివక్షత కూడదని మహిళలపై చిన్న చూపు చూపించకూడదని వారు తెలిపారు మహిళల మీద రోజు రోజుకు హింస పెరుగుతుంది దీనిని ప్రభుత్వాలు అరికట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేశ్వరరావు హైమావతి దుర్గా వీరమని పద్మ తదితరులు పాల్గొన్నారు

## సింగీతం గ్రామంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సింగీతం గ్రామంలో గురువారం నాడు స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నేతృత్వంలో గ్రామంలో రోడ్లను శుభ్రం చేశారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు పరిసరాలు మరియు ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు అలాగే వ్యాధులు రాకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు మురికి కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు మరియు వివిధ రకాల పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ యూత్ అధ్యక్షుడు ఏ ప్రభాకర్, వీరేశం మోహన్ అంబన్న మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రతి ఒక్కరు స్వచ్ఛత పాటించాలి

## మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ స్వచ్ఛతాహి సేవ పై భారీ ర్యాలీ బతుకమ్మ ఘాటు వద్ద శ్రమదానం



**జిన్నారం మేజర్ న్యూస్:**

ల్లారం మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ శ్రమదానం కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక మహిళలతో కలిసి పట్టణంలో స్వచ్ఛతాహి సేవ ఆవశ్యకతను వివరిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఆపై పట్టణంలోని కుడి కుంట బతుకమ్మ ఘాట్ వద్ద పరిసరాలను చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేశారు. ఈ మేరకు కమిషనర్ మాట్లాడుతూ... పట్టణ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ ఆటో సిబ్బందికి అందించాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ఓ నర్సింలు , ఏఈ కిష్టయ్య , స్థానిక అఖిలపక్ష నాయకులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి , పి. జయపాల్ రెడ్డి, ఆయా శాఖల సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, మెప్మా సిబ్బంది , అంగన్వాడి స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

**జిన్నారం మున్సిపాలిటీ లో...**

జిన్నారం మున్సిపల్ పరిధిలోని పల్లె ప్రకృతి వనంలో కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వనంలో పోగైన చెత్తాచెదారాన్ని చీపుర్లతో శుభ్రం చేసి తొలగించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# నేటివ్ ఇండియన్స్ ఫోరం పర్యావరణ విభాగం జాతీయ కార్యదర్శిగా పాలడుగు జ్ఞానేశ్వర్ నియామకం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి- నేటివ్ ఇండియన్స్ ఫోరం జాతీయ కార్యదర్శి గా నాగలిగిద్ద మండలం ముక్తపూర్ గ్రామ వాసి పాలడుగు జ్ఞానేశ్వర్ ను నియమించిన జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా పర్యావరణ సంరక్షణ కోసం పచ్చదనం వృక్ష సంపద కోసం పనిచేస్తూ 1కోటి మొక్కలు నాటే వరకు చెప్పులు వేసుకోనని శపదం పూని ఇప్పటి వరకు మూడున్నర లక్షల మొక్కలు నాటి వృక్షాలను పరిరక్షిస్తున్న జ్ఞానేశ్వర్ ను అభినందించి పర్యావరణ విభాగం జాతీయ కార్యదర్శి గా నియామకం అందజేయడం జరిగింది. పచ్చదనం కోసం కాలుష్య నియంత్రణ కోసం జ్ఞానేశ్వర్ పోరాటం చేస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల కలలకు తోడుగా... ఎమ్మెల్యే

## ఆటగాళ్ల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే
## క్రీడా ప్రతిభ వెలుగులు నింపుతున్న... ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారుల అభివృద్ధికి అనునిత్యం అండగా నిలుస్తున్నామని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఫాతిమా, కీర్తన, ఆకాంక్ష ,లావణ్య ,స్మితిక అనే విద్యార్థులు ఇటీవల జరిగిన కెలో ఇండియా రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు వెండి పథకాలు సాధించారు. త్వరలో తమిళనాడులో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ పోటీలలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ అండగా నిలిచారు. గురువారం సాయంత్రం పటాన్ చేరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులను అభినందించడంతోపాటు 70 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పటాన్ చేరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. దక్షిణాది క్రీడల్లో పాల్గొనబోతున్న స్థానిక క్రీడాకారులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందజేశారు. క్రీడాకారుల ప్రయాణ వసతి ఇతర ఖర్చులకు ఈ సాయం ఉపయోగపడుతుంది. క్రీడారంగ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ పట్టుదల, జట్టు భావన పెంపొందుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు భవిష్యత్తులో మరింత సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి , అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి ,అశోక్, పరమేష్ యాదవ్, రాజు పాల్గొన్నారు.

# గాంధీ భవన్లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



గాంధీ భవన్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళా నాయకుల తో కలిసి బతుకమ్మ ఆడిన నిర్మలా జగ్గారెడ్డి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ కు మాత్రమే స్వంతమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నదని ఆమె పేర్కొన్నారు. మహిళలందరూ బతుకమ్మ పండుగ ను సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు.





# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడంలో సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కృషితో రెండో స్థానంలో ఉంది కొండాపూర్, కంది, సంగారెడ్డి టౌన్, సంగారెడ్డి మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు... మొత్తం: 61 చెక్కులు వాటి విలువ రూ.1428500 సదాశివపేట క్యాంపు కార్యాలయ ఆవరణలో సదాశివపేట పట్టణం, మండలానికి చెందిన మొత్తం 21 చెక్కులు వాటి విలువ 5,08,000సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారుఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ మధ్యవర్తులు లేకుండా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలి... అధికారం లేకున్న నేను సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యను నా సమస్యగా భావించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా...కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి... కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది... అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతూ... మోసం చేసింది... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారు...కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ లు కొండల్ రెడ్డి, పాండు పట్టణ కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, చక్రపాణి, వివిధ మండలాల మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే

# రాష్ట్ర ప్రభుత్వనికి గుణపాఠం తప్పదు

### పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.శ్రీకాంత్ పొడపంగి నాగరాజు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం రోజున సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని టీ.పి.టి.ఎఫ్ ఆఫీసులో నిర్వహించడంఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎస్.వి. శ్రీకాంత్ పొడపంగి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తాం అని అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు 20 నెలల కాలం పూర్తయితున్నప్పటికీ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో పూర్తిగా విఫ్లమైందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేస్తూ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇచ్చే కాసులకు అలవాటు పడిన ప్రభుత్వం మరియు విద్యాధికారులు పర్యవేక్షణ జరపకుండా గాలికి వదిలేశారు ఈ విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు ఆచరణలో అమలు జరగలేదు వలన విద్య పేద,బడుగు, బలహీన వర్గాలకు విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారింది. రాజకీయ నాయకుల అండతో నడుస్తున్న అనుమతి లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రకటించి ఇచ్చిన హామీని తుంగలో తొక్కింది.విద్యారంగంలో నెలకొన్న సమస్యలను చెప్పుకోవడానికి కనీసం ప్రత్యేక విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా తన యొక్క నియంత పాలనను కొనసాగిస్తున్నారు. విద్యార్థులకు రావలసిన ఉపకార వేతనాలు సుమారు 8000 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు, ఉపకార వేతనాలు తక్షణమే విడుదల చేయాలి,సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రతి హాస్టల్ కు సొంత భవనాన్ని నిర్మించాలి,ఖాళీగా ఉన్న డీఈవో,ఎంఈఓ,టీచర్ పోస్టులను భర్తీ చేయాలని,గురుకుల లో ఫుడ్ పాయిజన్ జరిగి మరణించిన విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు పై సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తాంఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జాతీయ నాయకులు పి.మహేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోవనగిరి మధు,జన్నారపు రాజేశ్వర్, డి.శ్రీకాంత్,మంద నవీన్,రాష్ట్ర సహాయ కార్యదర్శిలు గౌతమ్ కుమార్, గోకినపల్లి మస్తాన్, గుర్రం అజయ్,డి.ప్రణయ్ కే.శ్రీనివాస్ కోశాధికారి రాణా ప్రతాప్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్,మాదారపు నాగరాజు, ప్రిన్స్, తీగల శ్యామ్,దీపాలక్ష్మి, ఎస్.కె అసిఫ్,గడ్డం గౌతం, హలీం పాషా,వెంకటేష్,రాజేష్,మర్రి మహేష్, శ్రీను,కార్తిక్,మునగాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ లేని సమాజం మన లక్ష్యం

### మత్తు పదార్థాలకు చెక్... యువతకు ప్రోత్సాహం
### డ్రగ్స్ ను తరిమివేయాలి భవిష్యత్తు కాపాడాలి...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ మంజీర విజ్ఞాన కేంద్రం సంఘాల ఆధ్వర్యంలో గురువారం పటేల్ గూడా లోని ఇష్ట కాలేజీలో సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా అమీన్ పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లను యువత దూరంగా ఉంచాలి, డ్రగ్స్ నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఆయన విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. యువత భవిష్యత్తు, రక్షణకు డ్రగ్స్ రహిత సమాజం అవసరం, మత్తు పదార్థాలు ఆరోగ్యానికి కుటుంబాలకు సమాజానికి హానికరం, డ్రగ్స్ రహిత జీవితం వల్ల సుస్థిర అభివృద్ధి సాధ్యం. పోలీసులు విద్యా సంస్థలు తల్లిదండ్రులు కలిసికట్టుగా పని చేయాలి, డ్రగ్స్ లేని సమాజమే నిజమైన సువర్ణ భారత్కు పునాది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, న్యాయవాది విజయ్, ప్రవీణ్ ప్రిన్సిపాల్ వాణి శ్రీనివాస్ సుదర్శన్ రెడ్డి కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలో విద్యుత్ వినియోదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 27వ తేదీన వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్ సూపరిండెంట్ శ్రీనాథ్, ఏడిఈ మాధవరావు గురువారం పేర్కొన్నారు. స్థానిక విద్యుత్ ఉపకేంద్రంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వినియోగదారుల సమస్యలను స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ సరఫరా లో తరచూ ఏర్పడే అంతరాయంతోపాటు సరఫరాలో ఏర్పడే హెచ్చుతగ్గులను పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే కొత్త సర్వీసులు ఇచ్చేందుకు ఏర్పడుతున్న జాప్యం యజమాని పేరు బదిలీ సర్వీస్ లో మార్పు విద్యుత్ త్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం వంటి అంశాలపై వినియోగదారాల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. పట్టణంలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**న్యాల్కల్, మేజర్ న్యూస్ :**



గ్రామాల్లో ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దూరం అవుతాయని ఎంపీడీవో గూడెం శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా - హీ - సేన 2025లో భాగంగా ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛోత్సవ్ - సక్షోత్సవాల సందర్భంగాగురువారం నాడు మండల కేంద్రమైన న్యాల్కల్ ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయం తో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాలలో ఏక్ దిన్ ఏ గంట ఏక అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే వ్యాధులు ప్రబలగుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు మురికి కాలువలు తీయించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అంతకు ముందు వివిధ పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సిద్ది లింగయ్య స్వామి, ఎంపీవో సౌజన్య, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, అధికారులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రావణ దహన ఉత్సవాలకు డిఎస్పి కి ప్రత్యేక ఆహ్వానం...

### పలికిన యువ నాయకులు రుష్వంత్ రెడ్డి...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్ట వద్ద మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో అక్టోబర్ రెండవ తేదీ సాయంత్రం నిర్వహించనున్న రావణ దహన కాండ, దసరా సంబరాలలో పాల్గొనాలని పటాన్ చేరు డిఎస్పి ప్రభాకర్ ని ఆహ్వానించిన యువ నాయకులు రుష్వంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దసరా రావణ దహన ఉత్సవాలను అక్టోబర్ 2 న అమీన్ పూర్ పెద్ద చెరువు కట్టపై అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహిస్తున్నాం, అని ఆయన తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సవాల్లో స్థానిక నాటక భక్తి గీతాలు ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నాం, రావణ మృత్యు దృశ్యం వేడుకల్లో రావణ బురుసు మినహాయించి బురుసులో అగ్ని ప్రదర్శనలు ఉంటాయి,భక్తి ప్రదర్శనలు రామాయణ కథ భాగాలు ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నాం. అలాగే నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆరాధనలో భక్తుల సందడి...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

శ్రీ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని అమీన్ పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా భవాని మాత మండపంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించిన పత్తి విజయలక్ష్మి నరసింహ దంపతులు, ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ.. శ్రీ దేవి ఆలయంలో ఈ సంవత్సరం శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రారంభించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ...ప్రతిరోజు ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నాం, భక్తుల కోసం ఉదయం మరియు సాయంత్రం ప్రత్యేక దర్శన సమయాలు ఏర్పాటు చేసాం, అమ్మవారి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రులు, నిత్య అన్నదానం నిర్వహించాము తొమ్మిది రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. దుర్గామాత చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలి అని ఆ దుర్గామాతను వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాచగిరి శేషగిరి గిరి ప్రదక్షిణ



**తూప్రాన్: మేజర్ న్యూస్**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, శ్రీ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం పురస్కరించుకొని శ్రీ మాధవానంద సరస్వతి, రంగంపేట పీఠాధిపతులచే గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవోపేతంగా ఆరంభించనైనది. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ రవీందర్ గుప్తా, కార్యనిర్వాహణాధికారి విజయ రామారావు, ధర్మకర్తలు జగ్గయ్య గారి శేఖర్ గుప్తా, చందా నాగరాజు, కొత్తపల్లి శ్రీనివాస్, గాలి కిష్టయ్య, కర్రె పద్మా వెంకటేష్, కూచవరం సంతోష్ రావు, నాయకం శ్రీనివాస్, రుద్ర శ్రీహరి, సురేందర్ రెడ్డి, గజ్వేల్, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయమోహన్, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ గణేష్ రెడ్డి, మొదలగువారు తూప్రాన్ నుండి వైశ్య సంఘం భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, తదుపరి ఆలయ వేద పండితులు అర్చకులు శ్రీ మాధవానంద స్వామి వారిని పూర్ణకుంభ స్వాగతంతో ఆహ్వానించినారు స్వామివారు గిరి ప్రదక్షిణ మహత్యియం భక్తులకు అనుగ్రహ భాషణం ద్వారా తెలిపినారు మరియు గిరి ప్రదక్షిణ దారిలో 33 దేవతల విగ్రహాల స్థాపనకై ఆలయ యంత్రాంగానికి సూచించనైనది, తదుపరి దేవస్థానం వద్ద నాచారం గ్రామానికి చెందిన అంతగోని పోచగౌడ్ దంపతులు దేవస్థానమునకు జల ప్రసాదం ప్లాంటు విరాళంగా బహుకరించినారు, శ్రీ స్వామి వారు ప్లాంటును ప్రారంభించినారు.

## వనదుర్గదేవిగా వనదుర్గమ్మ...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



ప్రసిద్ధి చెందిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. నాల్గవ రోజు గురువారం నాడు వనదుర్గామాతను వనదుర్గ దేవి (కూష్మాండ) రూపంలో, ఆకుపచ్చ చీర, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో ఉన్న గోకుల్ షెడ్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు కొనసాగిస్తూ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. ప్రతిరోజు నిత్యాన్నదానం కొనసాగుతుంది. ఆయా కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు శ్రీ మహాలక్ష్మి దేవిగా వన దుర్గమ్మ దర్శనం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగ ఐదవ రోజైన శుక్రవారం వనదుర్గామాత మహాలక్ష్మి దేవి (స్కందమాత) రూపంలో పెసర రంగు వస్త్రంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట లో గడికోటలో.. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో.. గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో.. భవాని కమాన్ వద్ద.. భవాని మందిరంలో.. దుర్గా భవాని మందిరంలో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి.. గురువారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులందరికీ దర్శనమివ్వగా ఉదయం సాయంత్రం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా మంటపాల నిర్వాహకులు మంటపాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపల నిర్వాహకులు అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు...

## ప్రతి ఒక్కరు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

గర్భిణీ స్త్రీలు బాలింతలతో పాటు ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని పెద్ద శంకరంపేట ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేటలోని పూస ల గల్లీలో అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికి ఆహారంపై అవగాహన కల్పించారు.. పోషకాల ఆహార వారోత్సవాల సందర్భంగా తల్లిపాల విశిష్టత. మాత సంరక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి మహిళలకు వివరించారు.. అంగన్వాడి కేంద్రాల ద్వారా బాలింతలకు గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరళ సుక్కమ్మ విజయలక్ష్మి అనురాధ జనాభాయ్ స్వాతి శివరాణి తదితరులు పాల్గొన్నారు...



## విద్యార్థులు సేవాదృక్పథం అలవర్చుకోవాలి.....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలని మద్దూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోని సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలని దానితోపాటు క్రమశిక్షణ సమాజంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రత్యేక శీతాకాల శిబిరం సందర్భంగా గ్రామంలోని పాఠశాల ఆవరణ చుట్టు పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఈ సీతకాల శిబిరం 7 రోజులపాటు గ్రామంలో నిర్వహించనున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, గ్రామస్తులు దాసరి పద్మా రెడ్డి, అధ్యాపక బృందం గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి స్వరూపిణి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**జహీరాబాద్, మేజర్ న్యూస్**

శ్రీ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా భవాని మాత మండపంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ భవానీ భజన మండలి ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్రీయ భజన పోటీలు ఆలయంలో ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రారంభిస్తారు. ప్రతిరోజు ప్రత్యేక హోమాలు నిర్వహించడం జరుగుతుంది. భక్తుల కోసం ఉదయం, సాయంత్రం ప్రత్యేక దర్శన సమయాలు ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రులు, నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతుంది. తొమ్మిది రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామనిదుర్గామాత చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలి అని ఆ దుర్గామాతను వేడుకున్నట్లు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రాయితీ యంత్రల పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

**రేగోడు మేజర్ న్యూస్:**

వ్యవసాయ రాయితీ యంత్రల పరికరాల కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జావీద్ ఓ ప్రకటనలో గురువారం తెలిపారు.ఆయన మాట్లాడుతూ పవర్ స్ప్రేయర్, బ్యాటరీ స్ప్రేయర్, రోటవేటర్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్,డిస్క్ హ్యారో, కల్టివేటర్,ఎంబి ప్లవ్,కేజ్వీల్,పవర్ వీడర్, పవర్ టిల్లర్,బ్రష్ కట్టర్ కొరకు ఈ నెల చివరి తేది:29 వరకు దరఖాస్తుచేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్సి,ఒక పాస్ ఫోటో, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్ పత్రాలతో రైతులు సంబంధిత శాఖ వ్యవసాయాధికారికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పేర్కొన్నారు.

## ఏక్ దిన్ ఏ గంట ఏ క్ సత్ శ్రమదాన్

**తూప్రాన్ :మేజర్ న్యూస్**



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతాహి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ శ్రమదాన్ నిర్వహించారు, కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ పరిధిలోని తూప్రాన్ పెద్ద చెరువు కట్ట మరియు స్మశాన వాటికకు వెళ్లే దారిలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి, ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు, కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ మధు, వార్డ్ ఆఫీసర్ రవి శంకర్ రెడ్డి , సురేష్ , నరేష్, విష్ణు, ఇర్ఫాన్, శానిటేషన్ మధు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## అంగన్వాడి టీచర్లు అరెస్టు

**తూప్రాన్: మేజర్ న్యూస్**

తూప్రాన్ పోలీసులు అంగన్వాడి టీచర్లను గురువారం అరెస్టు చేశారు అంగన్వాడి టీచర్లకు వేతనాలు పెంచాలని పనిగంటలు నిర్వహించాలని ఇతర డిమాండ్లతో అంగన్వాడి సిఐటియా యూనియన్ చలో సెక్రటేరియట్ పిలుపు నేపథ్యంలో తూప్రాన్ మండలంలోని అంగన్వాడి టీచర్లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లారు యూనియన్ అధ్యక్షురాలు ఇంద్రతోపాటు తదితరులను పాల్గొన్నారు ఏఎస్ఐ తో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు,

# అంగన్వాడీ టీచర్ల అరెస్టు లు అప్రజా స్వామికం



**మద్దూరు/మేజర్ న్యూస్....**

అంగన్వాడీ టీచర్లను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజా స్వామికమని అంగన్వాడీ టీచర్లు అన్నారు. గురువారం తెల్లవారుజామున మద్దూరు దూళ్మిట్ట మండలాలలోని గ్రామాల అంగన్వాడీ టీచర్లను మద్దూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి మద్దూర్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం ఈరోజు చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం అప్రజా స్వామికమని అన్నారు. ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని విద్యాబోధన బాధ్యత అంగన్వాడి ఉద్యోగులకు ఇవ్వాలని అన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ నువ్వు రద్దుచేసి ఒకే ఆన్లైన్ ఆప్ ను ఉంచాలని 5జి నెట్వర్క్ తో కూడిన మొబైల్ ఫోన్ లను అంగన్వాడి టీచర్లకు అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పెట్టిన మేనిఫెస్టో విధంగా 18 వేల రూపాయల వేతనం పిఎఫ్ అమలు చేయాలన్నారు. ఐసిడిఎస్ హామీ ప్రకారం 24 రోజుల సమ్మె వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఓ 8 సవరించి పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# నాలుగవ రోజు శ్రీ వారాహి అలంకారం

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని కెబిఆర్ కాలనీలో గల భవాని శంకర ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం నాలుగవ రోజు భవాని అమ్మవారు భక్తులకు శ్రీ వారాహి రూపంలో దర్శన మిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు సందడిగా మారాయి.

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ్‌కు ఘన నివాళులు



**గజ్వేల్ మేజర్ న్యూస్**

గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో వారికి బిజెపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించి అనంతరం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ :-అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో వారిని స్మరించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు చేపట్టిన సేవా పక్షంలో భాగంగా మన నరేంద్ర మోడీ మొదలుపెట్టిన స్వదేశీ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై స్వదేశీ ఉత్పత్తులనే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, జిల్లా బిజెపి కార్యదర్శి శశిధర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, కౌన్సిలర్లు కంటు సుభాష్ చంద్రబోస్, రామచంద్రం చారి, బిజెపి సీనియర్ నాయకులు జిల్లా రమేశ్, నాగు ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, మదుగురి నరసింహ ముదిరాజ్, బిజెపి నాయకులు కాశమైన సందీప్ కుమార్, ఐల మహేందర్, వేణుగోపాల్, కోటే స్వామి, శివలింగ బాలరాజు, మహిళా నాయకురాలు భక్తమాల, అబినాష్ చారి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలకు అడ్డగా ఆర్సీపురం డివిజన్

**రెసిడెన్షియల్ పర్మిషన్లు.. కమర్షియల్ నిర్మాణాలు**

**ఇష్టానుసారం కట్టడాలు.. పట్టించుకోని అధికారులు**

**జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ తీరుపై తీవ్ర ఆరోపణలు**

**రామచంద్రాపురం : మేజర్ న్యూస్**

రామచంద్రాపురం జీహెచ్?ఎంసీ డివిజన్? అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారుతోంది. పుట్ట గొడుగుల్లా రోజుకో అక్రమ నిర్మాణం పుట్టుకొస్తున్నా జీహెచ్ఎంసీ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వహిస్తున్నారు. బీహెచ్?ఈఎల్? చౌరస్తా నుండి ఇక్రిశాట్ పరిధి వరకు ఉన్న జాతీయ రహదారిపై పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా టౌన్? ప్లానింగ్ అధికారులు అటు వైపు చూసిన పాపానా పోవడం లేదు. ఎలాంటి పరిమితులు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నా సంబంధిత ఆఫీసర్లు మౌన వ్రతం వహించడం వెనక మతలబు ఏంటో అర్థం చేసుకోవచ్చు. కాకతీయ నగర్?, మల్లికార్జున నగర్?, మయూరి నగర్? కాలనీల పరిధిలో అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. జాతీయ రహదారిపై కొనసాగుతన్న నిర్మాణాల విషయంలో అవకతవకలు జరుతున్నా, ప్రలోభాలకు లోబడిన అధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారు. రామచంద్రారెడ్డి నగర్? కాలనీ మెయిన్ రోడ్డుపై లెన్స్? కార్ట్? పక్కన మొదలైన ఓ నిర్మాణం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎలాంటి సెట్ బ్యాక్స్? లేకుండా ప్రమాదకరమైన పరిస్థితుల్లో బిల్డింగ్ నిర్మాణం జరుగుతున్నా ఏ ఒక్క అధికారి అక్కడికి వెళ్లకోవడం శోచనీయం. రెసిడెన్షియల్? పర్మిషన్? తీసుకొని పక్కా కమర్షియల్? నిర్మాణం చేస్తూ, ఎలాంటి నిబంధనలు పాఠించకపోవడం సదరు బిల్డర్? చేస్తున్న ఘనకార్యం. రెండు బిల్డింగ్?ల మధ్యలో ఫీటు జాగ కూడ వదలకుండా అక్రమ నిర్మాణం చేయడంపై స్థానికులు మండి పడుతున్నారు. అధికారులకు ఫిర్యాదుల చేసినా పట్టించుకోవం లేదని, సదరు బిల్డర్? ఆఫీసర్లను మ్యానేజ్? చేసి అక్రమాలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటు లీడర్లను ఇటు అధికారులను అందరినీ చూసుకున్నానని, తన నిర్మాణాన్ని ఆపేవారే లేరని బిల్డర్ బిల్డప్? ఇవ్వడంపై స్థానికులు ఫైర్? అవుతున్నారు. అదేవిధంగా జాతీయ రహదారిపై భారీ ఎత్తున నిర్మిస్తున్న కమర్షియల్? షెడ్?ల విషయంలో కూడా అధికారుల తీరును ప్రతి ఒక్కరు



విమర్శిస్తున్నారు. ఎక్కడా లేని విధంగా ఆర్సీపురం డివిజన్? పరిధిలోనే ఇలాంటి అక్రమ నిర్మాణాలు ఎక్కువ య్యాయని, ఇప్పటికైనా జోనల్? కమీషనర్? స్పందించి సదరు నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు

**జిన్నారం మేజర్ న్యూస్**



:బొల్లారం మున్సిపల్ పరిధిలో దీన్ దయాల్ జయంతి వేడుకలను బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కెజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దేశానికి దీన్ దయాల్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, నాయకులు అఖిల్, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మేక్ ఇండియా అంటే 50 రూపాయలు ఉన్న పెట్రోల్ 120 రూపాయలు చేయడం మోడీ ప్రభుత్వం లక్ష్యాం



గజ్వేల్ మేజర్ న్యూస్.

గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ అధికారంలో వచ్చి 12 సంవత్సరాలు గడుస్తున్న భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ మార్క్ డెవలప్మెంట్ ఏమిటని ప్రశ్నించారుభారతదేశంలో జివెస్టి అనే పన్ను తీసుకువచ్చి దేశంలో 140 కోట్ల ప్రజల సొమ్మును జివెస్టి రూపంలో వసూలు జీఎస్టీ రూపంలో పేద ప్రజల నడ్డిని విరిచి జీఎస్టీ రూపంలో లక్షల కోట్లు వసూలు భారతదేశనికి ఏం ఉరగబెట్టారు అని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పై మండిపడ్డారు దేశంలో పేదరిక నిర్మూలన చేయవలసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ పేదవాని దగ్గర్నే ప్రతి వంద రూపాయలకు 28 రూపాయలు జీఎస్టీ రూపంలో వసూలు చేసి పేదవాడిని ఇంకా పేదవాడిగా చేసిందని తెలిపారుమేక్ ఇన్ ఇండియా అంటే లీటర్ 50 రూపాయలు ఉన్న పెట్రోల్ను 120 రూపాయలు చేయడమా? మేక్ ఇన్ ఇండియా అంటే లీటర్ 50 రూపాయలు ఉన్న డీజిల్ను 110 రూపాయలు చేయడమా?. మేక్ ఇన్ ఇండియా అంటే తులం బంగారం సామాన్యులకు అందలేని విధంగా, పేద ప్రజలు కొనలేని విధంగా 1లక్ష 18 వేల రూపాయలు చేయడమా? మేక్ ఇన్ ఇండియా అంటే యూరియా కోసం శత్రు దేశాలైన చైనాపై ఆధార పడటమా? మేక్ ఇన్ ఇండియా అంటే ఆయిల్ ను మలేషియా నుంచి దిగుమతి చేసుకోవడమా? మేకిన్ ఇండియా అంటే రష్యా జపాన్, లాంటి రాష్ట్రాలపై ఆధారపడటమేనా? అని ప్రశ్నించారు జీఎస్టీ తగ్గించినమని గొప్పలు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ తీరును ఖండించారు జీఎస్టీని పెంచింది మీరే జీఎస్టీ ని తగ్గించింది మీరే అని దాదాపుగా 8 సంవత్సరాలుగా జీఎస్టీ రూపంలో లక్షల కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు జీఎస్టీ పై భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు 2014 ఎన్నికల వచ్చిన మెజారిటీ 2018 ఎన్నికలలో రాలేదని దానినీ దృష్టిలో ఉంచుకొని రాబోయే ఎన్నికలలో అధికారం రాదని భయంతో జివెస్టి తగ్గించామని గొప్పలు చెప్పుకోవడం మానుకోవాలన్నారు అమెరికా లాంటి దేశాలు అధిక సుంకాలు విధిస్తుండడంతో మేక్ ఇన్ ఇండియా అనే పదం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఇప్పుడు గుర్తుకు వచ్చి దేశంలోనే వస్తువులను తయారు చేసుకోవాలని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని గత 12 సంవత్సరాలుగా మేకింగ్ ఇండియా ఎందుకు గుర్తు రాలేదని కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ను ప్రశ్నించారూ గత 12 సంవత్సరాలుగా భారత దేశ వ్యాపారవేత్తలు పారిశ్రామికవేత్తలు నరేంద్ర మోడీ సర్కార్ కు కనిపియ్యలేదా అని ప్రశ్నించారు జీఎస్టీ రూపంలో కొన్ని లక్షల కోట్ల రూపాయలు దాదాపు తెలంగాణ రాష్ట్రం నుండే గడిచిన ఎనిమిది సంవత్సరాల లో 13 లక్షల 20 వేల కోట్ల రూపాయలను వసూలు చేసి తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ ఏం చేసిందని ప్రశ్నించారు కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కార్యక్రమానికి రూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు రాష్ట్రంలో నేషనల్ హైవే రోడ్ల నిర్మాణం కూడా జరగలేదన్నారు తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్వే త్వరగా పెట్టింది ఏమిటని ప్రశ్నించారు కేవలం కులాల మధ్య చిచ్చు పెడుతూ రాముని పేరు చెప్పుకుంటూ బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందుతుందని అన్నారు కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ వలన జిడిపి పడిపోయిందని దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని బంగారం ధర ఆకాశాన్నింటిందని సామాన్యుడు కొనలేని పరిస్థితిని కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ తీసుకువచ్చిందని మండిపడ్డారు కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ విధానాల వలన ప్రపంచం తోని భారతదేశం పోటీ పడలేని స్థితిలో ఉందన్నారు భారతదేశంలో 50 కోట్లమంది నిరుద్యోగులుగా ఉన్నారని ఈ 12 సంవత్సరాల బిజెపి ప్రభుత్వ హయాంలో పేదరికం పెరిగిపోయిందని మండిపడ్డారు కులమత రాజకీయాలు చేయడం మానుకొని దేశంలో పేదరికం లేకుండా చేయాలని దేశం అంటే మట్టి కాదు మనుషులని దేవుళ్ళ పేరు రాజకీయం కోసం వాడొద్దని దేశాన్ని అమెరికా లాంటి దిగ్గజ దేశాలతో పోటీ పడే విధంగా కొత్త సంస్కరణలు తీసుకొచ్చి దేశం యొక్క ఆర్థిక స్థితిని పెంచాలని దేశంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలని, పేదరిక నిర్మూల చేయాలని కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారుకు హితవు పలికారు కులమతాల పేరుతో రాజకీయం చేయడం మానుకోవాలని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# కలెక్టరేట్ లో అట్టహాసంగా అటుకుల బతుకమ్మ వేడుకలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....





బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతికి ప్రతీక గా నిలిచిందని, మహిళల సామాజిక కలయికను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ లోనిర్వహించిన అటుకుల బతుకమ్మ ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, పూలతో అలంకరించి గౌరమ్మ కు పూజలు చేసి అటుకుల బతుకమ్మ సంబురాలను ప్రారంభించారు .రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోన్న బతుకమ్మ వేడుకలు ,పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు . బతుకమ్మ పండుగ లో ప్రధానంగా పూలతో గౌరమ్మను పూజించడం ప్రత్యేకత అని ,ఇతర పండుగల మాదిరి నైవేద్యాల కంటే పూలనే దేవతారాధనకు సమర్పించడం బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు కల్పిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పూలను పూజించే మన సంస్కృతి గొప్పదన్నారు. స్త్రీల ఐక్యత, కుటుంబ సఖ్యతకు ప్రతీకగా నిలిచే అటుకుల బతుకమ్మ లో కలెక్టర్, చిన్నారులు, మహిళలతో కలిసి పాటలు పాడి, ఆటలాడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జెడ్పిసిఇ స్వప్న, డిపిఓ సాయి బాబా, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి , పంచాయతీ రాజ్ శాఖ మహిళా ఉద్యోగులు, చిన్నారులు, ఇతరశాఖల మహిళా ఉద్యోగులు తదితర పాల్గొన్నారు.

# మహిళలను భాగస్వామ్యం చేస్తేనే దేశం పురోగతి

పటాన్ చెరు మేజర్ న్యూస్.

**ఇష్టా విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ తులసి, రజిత**
**సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య**
**మహిళల పట్ల వివక్షత చూపించకూడదు**
**మహిళలపై హింసను వ్యతిరేకించాలి**
**స్త్రీ, పురుషుల సమానత్వ భావన తేవాలి**
**సిఐటియు ఆధ్వర్యంలో సంబురంగా బతుకమ్మ సంబరాలు**



....మహిళలను అన్ని రంగాలలో భాగస్వామ్యం చేస్తేనే దేశం పురోగతి సాధ్యపడుతుందని ఇష్టా విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ తులసి, రజిత,సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య పేర్కొన్నారు. గురువారం పటాన్ చెరు పట్టణం లో సిఐటియు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు అంబరానంటాయి. ఈ కార్యక్రమానికి ఇష్టా విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ తులసి, రజిత మరియు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, రజిత, నర్సింగ్ కళాశాల లెక్చరర్ రత్నకుమారి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.ఈ సమాజంలో స్త్రీ పురుషుల సమానత్వం సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అన్నారు. మహిళల పట్ల వివక్షత కూడదని, మహిళలపై చిన్న చూపు చూయించకూడదని వారు చెప్పారు. మహిళల మీద రోజు రోజుకు హింస పెరుగుతుందని దీనిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మహిళలు కూడా అన్ని రంగాలలో మగవాళ్లకు సమానంగా అభివృద్ధి సాధిస్తున్నారని, ఈ శాతం ఇంకా బాగా పెరగాలని వారు అభిలాషించారు. మహిళల అభివృద్ధికి పాలకులు హితోదికంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల పట్ల వివక్షత భావన పోవాలని, స్త్రీ పురుషులు సమానం అనే భావన అందరిలో రావాలని, ఈ భావన పాలకులే కల్పించాలని అప్పుడే స్త్రీ, పురుషుల సమానత్వ భావన సమాజంలో కలుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, హైమావతి, దుర్గ, వీరమని, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ల,ఆయాల సమస్యల పరిష్కారం కోసం చలో సెక్రటేరియట్ వెళ్లకుండా ముందస్తు అరెస్టులు దారుణం

పటాన్ చెరు మేజర్ న్యూస్....

అంగన్వాడి టీచర్ల,ఆయాల సమస్యల పరిష్కారం కోసం చలో సెక్రటేరియట్ వెళ్లకుండా ముందస్తు అరెస్టులు దారుణమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు ప్రభుత్వం పైన ధ్వజమెత్తారు. సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తున్న టీచర్లను అరెస్టు చేయడం సిఐటియు పటాన్ చెరు ఏరియా కమిటీ శుక్రవారం తీవ్రంగా ఖండించింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు మాట్లాడుతూ నేడు సిఐటియూ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తున్న టీచర్లను ఆయాలను పటాన్ చెరు, రామచంద్రాపురం, కొల్లూరు, జిన్నారం, అమీన్పూర్ పోలీస్ స్టేషన్లో చలో కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఉదయం 6 గంటల నుండి అంగన్వాడీ టీచర్లు ఆయాల ఇంటి వద్దకు వెళ్లి అదుపులోకి తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రీ ప్రైమరీ, పిఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలన్నారు.అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలు, టీఏడీఏలు వెంటనే చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను రాష్ట్రవ్యాప్తంగా మరింత తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వినియోగదారుడా మేలుకో..

## అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కుంబాల రవీందర్..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

జీఎస్టీ తగ్గింపు తర్వాత సబ్బులు షాంపూలు కిరాణా సామన్లు ఏది కొన్నా ఈ పని మరవద్దని వినియోగదారుల అసోసియేషన్ అధ్యక్షులు కుంబాల రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వస్తు సేవల పన్ను జీఎస్టీలో మార్పులు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అమలులోకి వచ్చిందని. ఆ తర్వాత మీరు దుకాణాలు షాపుల్లో సబ్బులు షాంపులు బిస్కెట్లు కిరాణా సామగ్రి వంటివి ఏది కొనుగోలు చేసినా కచ్చితంగా చేయాల్సిన ఓ పని ఉందన్నారు. వినియోగదారులు దుకాణానికి వెళ్లి కొనే వస్తువు విషయంలో చేయాల్సిన పని తీసుకోవాల్సిన జాగ్రత్తలు వినియోగదారుల వ్యవహారాల శాఖ నిబంధనల గురించి ఈ కథనం ద్వారా తెలుసుకుందాం..గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ)లో భారీ మార్పులు చేసింది. కేంద్ర ప్రభుత్వం. పన్ను శ్లాబులను రెండుకు పరిమితం చేసిందన్నారు. ఇకపై 5నుంచి 18 శాతం పన్ను శ్లాబులు మాత్రమే ఉండనున్నాయి. దీంతో చాలా రకాల వస్తువుల ధరలు ఒక్కసారిగా దిగివస్తాయి. ఈ మార్పులు సెప్టెంబర్ 22 నుంచే అమలులోకి వచ్చిందన్నారు. అప్పటి నుంచి ధరలు తగ్గుతాయని అందరికి తెలిసిందే. ముఖ్యంగా ఈ ప్రభావం పేద, మధ్య తరగతి ప్రజలపై అధికంగా ఉంటుంది. సబ్బులు షాంపులు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడం ద్వారా వారిపై భారం తగ్గనుంది. అయితే, అది అంత సులభమేమీ కాదని విశ్లేషకులు అంటున్నారు. కొత్త ఎంఆర్పీ తో వస్తువులు మార్కెట్లోకి వచ్చేందుకు చాలా సమయం పడుతుందని అంటున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 22వ తేదీ తర్వాత ఏ వస్తువు కొన్నా ఓ పని చేయాలంటున్నారు. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.ప్రధానంగా ప్యాకింగ్ చేసిన వస్తువులు కొనుగోలు చేస్తున్నప్పుడు వినియోగదారులు జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. వినియోగదారుల వ్యవహారాల శాఖ గతంలో ఇచ్చిన మార్గదర్శకాలను సవరించడంతో స్థానిక దుకాణాల్లో కొంత గందరగోళం తలెత్తే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. సెప్టెంబర్ 22కు ముందు తయారై ప్యాకింగ్ చేసిన వస్తువులపై కొత్త ఎంఆర్పీతో స్టిక్కర్లు అతికించేందుకు అనుమతించింది. అయితే, పాత ఎంఆర్పీ కనిపించేలా ఉండాలని స్పష్టం చేసింది. అంటే పాత, కొత్త ఎంఆర్పీ ధరలు వస్తువుపై కనిస్తాయి. దీంతో అయోమయానికి గురికాకుండా కొత్త ధర ఏది, ఎంత మేర తగ్గింది అనే విషయాన్ని గుర్తించాలి. లేదంటే కొందరు దుకాణదారులు పాత ధరలకే విక్రయించి అదనంగా వసూలు చేసే ప్రమాదం ఉంటుంది. అందుకు బదులుగా కొత్త ధరల జాబితాను డీలర్లు రిటైలర్లకు అందించి వాటి ప్రకారం కొత్త రేట్లతో స్టికర్లు వేయాలని తెలిపింది. పాత ప్యాకేజింగ్ స్టాక్ పై ధరలు మార్చి విక్రయించుకునేందుకు మార్చి 31, 2026 వరకు అవకాశం కల్పించింది. లేదా స్టాక్ అయిపోయేంత వరకు ఈ సేవలు కొనసాగించవచ్చు. అంటే కొత్త ఎంఆర్పీతో కొత్త వస్తువులు మార్కెట్లోకి వచ్చే వరకు పాత వస్తువులే ఉంటాయి. వాటిపై కొత్త రేట్లతో స్టిక్కర్లు ఉంటాయి. వాటిని గుర్తించగలిగినప్పుడే జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం వినియోగదారులకు అందుతుందని చెప్పవచ్చు.జీఎస్టీ కొత్త పన్ను శ్లాబుల ప్రకారం 5 శాతం లేదా 18 శాతం మాత్రమే ఉంటుంది. సెప్టెంబర్ 22వ తేదీ తర్వాత తయారు చేసే వస్తువులు, దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త ఎంఆర్పీ ముద్రించాల్సి ఉంటుంది. అయితే, మందులు, మెడికల్ సామగ్రికి ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. పాత వస్తువులు, ఔషధాలపై ఎంఆర్పీ మార్చడం తప్పనిసరి ఏం కాదు. కానీ, కొత్త స్టిక్కర్లు, ముద్రలు వేసి విక్రయించవచ్చు. అయితే, పాత ఎంఆర్పీ రేట్లు కనిపించాలి. కొత్త ధరలు తగ్గినట్లు స్పష్టంగా కనిపించాల్సి ఉంటుంది. వినియోగదారులు బిల్లులు చెల్లించేటప్పుడు బిల్లు అడిగి తీసుకుని అందులో కచ్చితంగా చెక్ చేయాలి. పాత ధర వేశారా లేదా కొత్త ధర వేశారా? చూడాలి. పాత ధర వేసినట్లయితే ప్రశ్నించాలి. కొత్త ధరతో మాత్రమే కొనుగోలు చేయాలి. లేదంటే నష్టపోయే ప్రమాదం ఉంది. పాత స్టాక్‌ను కొత్త రేట్లతోనే విక్రయించాలి. పాత స్టాక్ కదా అని పాత ధరతో విక్రయిస్తామంటే కుదరదు. తగ్గిన జీఎస్టీ రేట్ల ప్రకారమే ధర ఉండాలి. ఈ విషయాలను కొనుగోలుదారులు కచ్చితంగా గుర్తుంచుకోవాలని ఇలాంటివి తెలియక పోతే భారీగా నష్టపోతారని తెలిపారు.టోల్ ఫ్రీ నెంబర్ 1915 వాట్సాప్ నెంబర్ 8800001915 సంప్రదించాలని అన్నారు.

# నిజాంపేటలో చండీ హెూమం

**రామాయంపేట మేజర్ న్యూస్**




నిజాంపేట మండల కేంద్రంలో శ్రీ దుర్గా మాత అమ్మవారు నాలుగో రోజులో భాగంగా కాత్యాయనీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారని గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి అన్నారు. అలాగే గ్రామస్తుల సహకారంతో మహా చండీ హెూమ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోరికలు నెరవేర్చే కాత్యాయనీ దేవి దుర్గా దేవి అని హైదరాబాద్ పురహితులు అనుఫ్ శర్మ ఆధ్వర్యంలో మహా చండీ హెూమ కార్యక్రమం చేపట్టామన్నారు. మహా చండీ హెూమం కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనులు అందరికీ అమ్మవారి కృపా కటాక్షాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలిమేటి నాగరాజు, ఉపాధ్యక్షులు తమ్మలి రమేష్, కోశాధికారి తిరుమల గౌడ్, సదాశివలింగం, రాములు గౌడ్, వీరమల్లు బాలయ్య, వినయ్ గౌడ్,రంజిత్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్, శివ, కరుణాకర్, జిపి స్వామి, పున్న వెంకటస్వామి,నాయిని వెంకటేశం, గుండు శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# రేజింతల్ గ్రామంలో అట్లా బతుకమ్మ సంబరాలు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్**





మండలంలోని రేజింతల్ గ్రామంలో గురువారం నాడు నవరాత్రి ఐదవ రోజు సందర్భంగా అట్ల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈయొక్క అట్లా బతుకమ్మ సంబరాలు కు ముఖ్య అతిధిగా హాజరైన జహీరాబాద్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అస్మా హాజరయ్యారు బతుకమ్మ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ. రకరకాల పువ్వులతో, భూమి, నీరు మరియు మానవుల మధ్య సంబంధాన్ని తెలియజేస్తుంది, ఐకమత్యాన్ని నెలకొల్పుతుంది. బతుకమ్మ పండుగా స్త్రీల సృజనాత్మకతను, సాంస్కృతికి ప్రతీక అని అన్నారు.అందుకే స్త్రీలు ఎలాంటి కష్టమైనా సవాలును ఎదురుకోవాల్సి వచ్చిన బలంగా ధైర్యంగా ముందుకు వెళ్లగలుగుతున్నారు మరియు సంరక్షించుకోగలుగుతున్నారు అని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ పార్టీ అధ్యక్షులు సామేల్, మండల ముఖ్య మహిళా కాంగ్రెస్ నాయకురాలు మల్లిక, తుకారాం, గ్రామ నాయకులు ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సీరజుద్దీన్,మహాముడ్మీయ, మొషప్ప, సంగప్ప,పంచాయతీ కార్యదర్శి అరుణజ్యోతి, పెద్దసంఖ్యలో మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ వి ఎస్ పరిశ్రమలో కార్మికుడు మృతి...

**గుమ్మడిదల మేజర్ న్యూస్**



గుమ్మడిదల మండల కేంద్రంలోని ఎస్వీఎస్ పరిశ్రమలో అభిషేక్ (22) కార్మికుడు మృతి,రెండు రోజులు గడుస్తున్నా గాని కుటుంబ సభ్యులకు విషయం తెలియకుండా గోప్యంగా ఉంచిన పరిశ్రమ యాజమాన్యం, పరిశ్రమపై చర్యలు తీసుకోవాలంటూ కార్మికుల ఆందోళనలు చేపట్టారు. ఇప్పటివరకు పరిశ్రమపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనర్వం, ఇతర రాష్ట్రాలకేని వలస వచ్చి పొట్ట చేతుల పట్టుకొని బిక్కు బిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి కార్మికులపై పరిశ్రమల యాజమాన్యులు వెట్టి చాకిరి చేయిస్తూ, ఇష్ట రాజ్యంగా వివరిస్తున్నారు. తక్షణమే యూనియన్ల ప్రతినిధులు ఇలాంటి పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలంటూ కార్మికులు ఆందోళనలు చెందుతున్నారు.